
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 241 | శనివారం 21 జూన్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# విశాఖలో యోగా..

# ప్రపంచ రికార్డు



- విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు
- యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణః ప్రధాని నరేంద్రమోదీ
- యోగాంధ్ర ఒక చరిత్ర ః సీఎం చంద్రబాబు
- యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవంః డిప్యూటీ సీఎం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

విశాఖలో శనివారం నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచ రికార్డును సాధించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. విశాఖలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరై యోగసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ప్రపంచ దేశాలను కలిపింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేళ్లలో కోట్ల మంది - మిగతా3లో

# చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

**గుంటూరు**



ముఖ్యమంత్రిగా చంద్రబాబు పని అయిపో యిందని.. ప్రజా సమస్యలపై ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా ఆయనకు లేకుండా పోయిందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. యోగా డే పేరుతో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారంటూ.. శనివారం మధ్యా హ్నం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మామిడి రైలు సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదు. చంద్రబాబు - మిగతా3లో

# సరికొత్త చరిత్ర..

- యోగా డేపై సీఎం చంద్రబాబు
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించాం
- ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమం
- యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారు




**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో నిర్వహించిన యోగా డే విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. యోగాంధ్ర సూపర్ హిట్ అని అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించామని తెలిపారు. 3 లక్షల 3వేల మందికి పైగా అనుకున్న సమయానికి వేదిక వద్దకు చేరుకున్నారని.. ఒకేసారి రెండు గిన్నీస్ రికార్డులు సృష్టించటం ఇదే ప్రథమమని అన్నారు. ప్రజా చైతన్యం తోనే ఈ విజయం సాధించామన్నారు. ప్రకృతి కూడా కరుణించిందని చెప్పారు. 20 రోజుల క్రితం వర్షం పడుతుందని చూపించటంతో ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేశామని.. వరుణదేవుడు కూడా కరుణించాడన్నారు. అన్ని దేశాలు గుర్తించేలా ప్రధాన మంత్రి నరేంద్ర - మిగతా3లో




## ఆర్డీటీకి అండగా నిలుదాం

# క్రికెటర్ల ర్యాలీ




- ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేద్దాం
- కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలి
- ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ
- అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో సీనియర్ క్రికెటర్ల మీడియా సమావేశం




**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి అనంతపురం జూన్ 21:**

కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని రేపు జరగబోయే ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేయాలని మచ్చా రామలింగారెడ్డి పిలుపునిచ్చారు అనంతపురం జిల్లా సీనియర్ క్రికెటర్లు ఈ రోజు నీలం సంజీవరెడ్డి స్టేడియంలోని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు సీనియర్ క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని తిరిగి అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ సేవలు అందించాలని ఆకాంక్షించారు గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థ విద్య, వైద్యం, క్రీడరంగాలలో అనేక సేవ కార్యక్రమాలు అందించిన విషయం ప్రతిఒక్కరికి తెలుసునని జిల్లాలో ప్రతి ఒక్కరూ ఆర్డీటీ అండగా నిలవాలని - మిగతా2లో

# విశాఖలో యోగా.. ప్రపంచ రికార్డు

-మొదటిపేజీ తరువాయి

జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. యోగాంధ్ర ద్వారా చరిత్ర సృష్టించాం. యోగాంధ్రలో పాల్గొనేందుకు దాదాపు 3.3 లక్షల మంది వచ్చారు. తొలిసారి రెండు గిన్నిస్ రికార్డులు సృష్టించాం. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కోసం 2.45 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇవ్వాలని అనుకుంటే.. ఇప్పుడు 1.80 కోట్ల మందికి సర్టిఫికెట్లు ఇవ్వాల్సి వస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ప్రపంచ యోగా దినోత్సవం భారతావనికి దక్కిన గౌరవం. యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారు. రుగ్వేదం యోగా విశిష్టతను, గొప్పదనాన్ని చెబితే దానిని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వవ్యాప్తం చేశారన్నారు యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసు కోవాలని, విశ్వ నరుడు నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా దినోత్సవాన్ని "యోగా ఒకే భూమి ఒకే ఆరోగ్యం అనే థీమ్ ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం తాలూకు విశిష్టతను యోగా ద్వారా ఖండాంతరాలకు చేర్చిన ఘనత నరేంద్ర మోదీదే. యోగా సాధకులు ఎంతటి దఢ



చిత్తాన్ని కలిగి ఉంటారో ఒత్తిడి జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడ తారో అన్నదానికి మోదీ నిలువెత్తు ఉదాహరణ యోగా డే విషయమై మోదీ ప్రతిపాదన కు 177 దేశాలు ఆమోదం తెలిపాయి.

**విశాఖ వేదికగా గిన్నిస్ రికార్డు**

విశాఖ వేదికగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ఈ విశిష్ట కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీతోపాటు గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఈ కార్య క్రమానికి లక్షలాది మంది ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు,పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, యోగా సంఘాలు, నౌకాదళం, కోస్ట్ గార్డు సభ్యులు,పారిశ్రామిక వేత్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వీరంతా విశాఖ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు సామూహిక యోగా ప్రదర్శనలు చేశారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాదాపు 2 లక్షల మంది ఆసనాలు వేశారు. సముద్రంలో యుద్ధ నౌకలపై నేవీ సిబ్బంది, వారి కుటుంబాలు వేసిన యోగసనాలు అందరినీ ఆకర్షించాయి. అంతకు ముందు ప్రధాని మోదీ యోగా స్మారక పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు.

# చంద్రబాబు ముఖంలో అదే క్రూరత్వం, కుటిలత్వం

-మొదటిపేజీ తరువాయి

తీరుతో తీరుతో ఆక్వా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయింది. రైతుల సంక్షేమం కోసం చంద్రబాబు ఒక్క మంచి పని అయినా చేశారా?. చివరకు సమస్యలపై కేంద్రాన్ని నిలదీసేందుకు ఆయనకు ఢిల్లీకి వెళ్లే ఓపిక కూడా లేకుండా పోయింది. సీఎంగా చంద్రబాబు పని అయిపోయింది. జగన్ మొన్నీమధ్యే వెళ్లి వచ్చాక కేంద్ర మంత్రి వెళ్లి పొగాకు రైతులను కలిశారు. గతంలో గిట్టుబాటు ధరలు లేకపోతే జగన్ పిలిచి చర్చలు జరిపేవారు. గిట్టుబాటు ధర వచ్చేదాకా చేయాల్సిందంతా చేసేవారు. కానీ, ఈ ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదు. కేవలం మీడియా హైప్‌తోనే చంద్రబాబు పాలన కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు. కూటమి పాలనలో వీధుల్లోనే గంజాయి అమ్ముతున్నారు. కుప్పంలో జరిగే అరాచకాలు చంద్రబాబుకి కనిపించడం లేదా?. పోలీసుల వ్యవస్థను భ్రష్టు పట్టించారు. అమాయకులపై, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై పోలీసులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. తప్పుడు కేసులు పెట్టి వైఎస్సార్‌సీపీ శ్రేణుల్ని ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారు.

అడిగితే తాట తీస్తా! అంటూ చంద్రబాబు మాట్లాడిన మాటలను సజ్జల వీడియో ప్రదర్శించి చూపించారు.

?హిప్నటిస్ట్ తరహాలో చంద్రబాబు ప్రవర్తన ఉంటోంది. చంద్రబాబు తాను చేసే తప్పులను ఎదుటి వారిపై నెడతారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏది జరిగినా జగన్‌పై నెపం వేసే



ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారు. యోగా డే పేరుతో తండ్రీకొడుకులు డ్రామాలు చేస్తున్నారు. యోగా బాగా అలవాటు ఉండేవారికి స్థితప్రజ్ఞత? కనిపిస్తుంది. కానీ, చంద్రబాబు మోహంలో అదే క్రూరత్వం, కుటిలత్వం కనిపిస్తున్నాయి.

చంద్రబాబు యోగా డే పేరుతో హైడ్రామా చేస్తున్నారు

చంద్రబాబు ఏడాది పాలనంతా డొల్లా. ఆయనకు అధికారం అంటే బాధ్యత లేదు. లేని స్కాం పేరు చెప్పి డ్రామా చేస్తున్నారు. ఐదేళ్లు లిక్కర్‌స్కాం పేరుతో కథ నడిపిస్తారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మద్యం మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. చంద్రబాబు పాలనలో అన్ని వ్యవస్థలు విఫలం అయ్యాయి. ఆయన అధికారంలో వచ్చాక అనేక పథకాలకు కోత పట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ప్రజలు తప్పకుండా చంద్రబాబుని నిలదీస్తారు.

వైఎస్సార్‌సీపీ వేసిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పడం లేదు. చంద్రబాబుకి అసలు పరిపక్వతే లేదు. ప్రెస్ మీట్‌లో జగన్ అడిగిన ప్రశ్నలకు బాబు సమాధానం ఇవ్వడం లేదు. భూస్థాపితం చేస్తారట.. తాట తీస్తారట.. ఇవేనా ఆయన ఇచ్చే సమాధానాలు. రప్పా రప్పా ఫ్లకార్డులపై నానా రాద్ధాంతం చేస్తున్నారు. ఆ ఫ్లకార్డు పట్టుకుంది టీడీపీ కార్యకర్తే. పవన్ కల్యాణ్ ఎక్కడ రాష్ట్రంలో ఆయన ఎక్కడా కనిపించడం లేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో వైఎస్ జగన్ నిబద్ధతతో ఇచ్చిన హామీలు అమలు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక లక్షా 67 వేల కోట్లు అప్పు చేశారు. ఎన్నికల సమయంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ఇంటింటికీ బాండ్లు పంపిణీ చేశారు. ఇప్పుడది చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. ఆ హామీలు అమలు చేసేదాకా ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తూనే.. పోరాడుతూనే ఉంటుంది అని సజ్జల ఉద్ఘాటించారు.

# నిత్యం యోగా చేయాలి









అనంత జిల్లా ఎస్పీ పి జగదీష్

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం

ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్ , తదితరులు..

**అంకుశం క్రైమ్ ప్రతినిధి అనంతపురం జూన్ 21 :**నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని యోగాతో సంపూర్ణ ఆయుష్షు పెరుగుతుందని ప్రతి ఒక్కరూ యోగాని జీవితంలో భాగం చేసుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ పిలుపునిచ్చారు

అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ లి విశాఖపట్నం నుంచి లైవ్ ద్వారా కార్యక్రమం వీక్షిస్తూ.. యోగా ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ , జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు.. ఈకార్యక్రమంలో పాల్గొన్న నగర పాలక సంస్థ మాజీ మేయర్ ఎం.స్వరూప, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఆర్డీఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, డీపీఓ నాగరాజునాయుడు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా గురువులు, పెద్ద ఎత్తున ప్రజలు, తదితరులు..

## పేరంట్స్‌ను వదిలేసిన వారికి బుద్ధిచెప్పిన ఆర్డీఓ

**కడప :** ఆస్తులు చేతికి వచ్చే వరకు అమ్మానాన్న ఆస్తులు చేతికి వచ్చిన తర్వాత మూసలోళ్లు చేతకాని వాళ్లు అయిపోతున్నారు. వృద్ధాప్యంలో వారిని సరిగా చూసుకోవాల్సిన బిడ్డలు పట్టించుకోని ఘటనలు చాలా చూశాం. అలాంటి బిడ్డలకు గట్టిగా బుద్ధి చెప్పారు జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ. ఆస్తులు ఉన్నా లేకపోయినా కన్నవాళ్లను చూసుకోవడం పిల్లల బాధ్యత అని చెప్పుకొచ్చారామె. ప్రొద్దుటూరురుకు చెందిన మాలేపాటి మోహున్మురావు, గౌరమ్మ దంపతులు ఏదో చిన్న వ్యాపారం చేసి డబ్బులు కూడబెట్టారు. ఐదుగురు కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. వయోభారంతో వ్యాపారం సాగడం లేదు. దీంతో దాన్ని ఆపేశారు. తమను సాకుతారన్న ఆశతో రంగయ్యగారి సత్రంవీధిలో ఉన్న ఇంటిని ఏడాది క్రితం పిల్లలకు రాసి ఇచ్చేశారు. ఈ మేరకు గిఫ్ట్ డీడ్ రాసి ఉంచారు. ఆస్తి తమ చేతికి రావడంతో కుమార్తెలు తమ నిజస్వరూపం చూపించారు. తమ పేరు మీద ఆస్తి వచ్చేసరికి తల్లిదండ్రులను పట్టించుకోవడం మానేశారు. తిండి కూడా పెట్టడం లేదు. వాళ్ల అనారోగ్య సమస్యలకు మందులు కూడా

## ఆర్డీటీకి అండగా నిలుదాం క్రికెటర్ల ర్యాలీ

-మొదటిపేజీ తరువాయి

అన్నారు రేపు జరిగే ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను జిల్లాలోని ప్రతి క్రికెటర్ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ంసీనియర్ క్రికెటర్ భీమలింగరెడ్డి మాట్లాడుతూ ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీ ఆదివారం (22/06/2025) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ ర్యాలీ జరుగుతుందని ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమై సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు సాగుతుంది తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ క్రికెటర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా జిల్లాలోని క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. అనంతరం ఆర్డీటీకి అండగా ఉందాం ర్యాలీ పోస్టర్ ను సీనియర్ క్రికెటర్లు ఆవిష్కరించారు ఈ సమావేశంలో సీనియర్ క్రికెటర్లు సురేష్, కమలాకర్ నాయుడు, చంద్రమోహన్ రెడ్డి, మురళి, విజయరాజు తదితరులు పాల్గొన్నారు

## సరికొత్త చరిత్ర..

-మొదటిపేజీ తరువాయి

మోదీ యోగాంధ్రకు విశేష ప్రాచుర్యం కల్పించారని అన్నారు. ఇంత పెద్ద వేడుకను చిన్న ఇబ్బంది కూడా లేకుండా సాంకేతిక సాయంతో విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.

**అందరికీ అభినందనలు**

యోగాంధ్ర పిలుపుతో అర్ధరాత్రి లేచి అన్ని వయసుల వారు వచ్చేశారన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్ బేస్ యోగా నిర్వహించామన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో అనుకుంటే 101 చోట్ల చేశారని తెలిపారు. లక్షకు పైగా ప్రదేశాల్లో రెండున్నర కోట్లమంది యోగా చేసినట్లు వెల్లడించారు. విశాఖలో 10 ఏళ్ల క్రితం హుద్ హుద్ పరిణామాలను ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. నాడు దీపావళి టపాసులు కాల్చొద్దంటే మానేశారని.. నేడు యోగాకు రమ్మంటే ఉత్సాహంగా తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ సీఎం అభినందనలు తెలియజేశారు.

**ప్రధానికి సీఎం కృతజ్ఞతలు**

11వ అంతర్జాతీయ యోగా డే నిర్వహణపై ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటిస్తామన్నారు. గేమ్ ఛేంజర్‌గా నిలిచిన ఈ వేడుకకు ఓ లాజికల్ ముగింపు ఇస్తామని తెలిపారు. యోగా వల్ల కుటుంబానికి భారం కాదని.. రాష్ట్రానికి భారం కాదని గుర్తించాలన్నారు. ఇంకా పెద్ద ఎత్తున యోగాంధ్రను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి నూతన ఒరవడిలు సృష్టిస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుతూ వైద్య ఖర్చులు బాగా తగ్గేలా ఈ ప్రాజెక్టు రూపొందుతోందన్నారు. మంత్రి లోకేష్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం పనితీరు వల్ల ప్రజా చైతన్యం పెరిగిందని ప్రధాని గుర్తించారన్నారు. వాస్తవాలు లేకుంటే ప్రధాని మాట్లాడరని.. ప్రధాని ప్రశంసలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రానికి ఒక కొత్త దిశ

ఏపీలోని విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంపై మంత్రి నారా లోకేష్ తాజాగా స్పందించారు. ఈ కార్యక్రమం నిర్వహణపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రుల కోరికలను నెరవేర్చుతున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగాంధ్ర విజయవంతంగా నిర్వహించబడటంతో, మాకు గురుతర బాధ్యత నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెండు వరల్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నెలకొల్పినట్లు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అట్రాక్షన్ గా నిలిచిందన్నారు.

**అనుకున్న దానికంటే..**

ప్రధానికి గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించామని, ఆశించిన దాని కంటే ఎక్కువ మంది దీని కోసం వచ్చినట్లు చెప్పారు. ఈ క్రమంలో ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లనే యోగాంధ్ర విజయవంతమైందని మంత్రి లోకేష్ అన్నారు. ప్రధాని మోదీ అభినందించడం తనకు చాలా ఆనందంగా ఉందని, ఆయన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని వెల్లడించారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే యోగాంధ్ర ప్రశాంతంగా ముగిసిందన్నారు. ప్రధాని వ్యాఖ్యలను బాధ్యతగా స్వీకరిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

**99 పైసలకే ఎకరా భూమి**

'యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయం. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తాం. దక్షిణ భారతదేశంలో ఉన్నతమైన ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దుతామని' మంత్రి లోకేష్ ఈ సందర్భంగా తెలిపారు. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఐటీని ప్రోత్సహించాలంటే మెరుగైన సదుపాయాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వడం వల్ల టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రంలోకి వచ్చాయని మంత్రి లోకేష్ వివరించారు.

**రాష్ట్రానికి ఒక కొత్త దిశ**

ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, రాష్ట్రం ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి అంశాలు ముఖ్యమైనవని ప్రస్తావించారు మంత్రి లోకేష్. మా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. యువతకు మంచి అవకాశాలు కల్పించడం, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడటమే మా లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధంగా యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక కొత్త దిశను చూపించిందన్నారు. ప్రజల చైతన్యం, ప్రభుత్వ చర్యలు, ప్రైవేట్ రంగం సహకారం కలిసినప్పుడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు నారా లోకేష్.

## విశాఖ వేదికగా యోగాంధ్ర వరల్డ్ రికార్డ్




-మొదటిపేజీ తరువాయి

విజయవంతం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేశారని చెప్పారు. ఒక్క విశాఖలోనే కాక ఏపీవ్యాప్తంగా దాదాపు రెండు కోట్ల మందికి పైగా ప్రజలు యోగాసానాల్లో పాల్గొని చరిత్ర సృష్టించారని అన్నారు. ప్రజలు, కూటమి నేతలు, అధికారులు సమన్వయంతో యోగాంధ్రని విజయవంతం చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో శనివారం తెల్లవారుజామునే యోగాలో పాల్గొనేందుకు ప్రజలు తరలివచ్చారని %ఎవీ=ణూ% చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలకు ఉత్తరాంధ్ర ప్రజలు ఇచ్చే గౌరవం ఇదని అన్నారు. విశాఖపట్నం వేదికగా యోగా దినోత్సవం గిన్నిస్ రికార్డ్ సాధించటం దేశానికి గర్వకారణమని ఉద్ఘాటించారు. ప్రజలు, యోగా సాధకులు స్వచ్ఛందంగా యోగాంధ్రలో పాల్గొన్నారని తెలిపారు ఎంవీ ప్రణవ్ గోపాల్. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. అందుకు ప్రజలు తమవంతు సహకారం యోగాలో పాల్గొని అందించారని చెప్పారు. యోగాంధ్రతో ప్రపంచం అంతా విశాఖపట్నం వైపు చూసిందని వెల్లడించారు. యోగాంధ్రతో విశాఖపట్నం ఖ్యాతి మరోసారి ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఈ సందర్భంగా యోగాంధ్రని విజయవంతం చేసిన ప్రజలకు, కూటమి నేతలకు, అధికారులకు ఎంవీ ప్రణవ్ గోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామరెడ్డి తాగునీటి పథకం కింద

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీరు వెళ్లేలా చూడాలి

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.
- : కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాము తోడుగా ఉంటాం
- : శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తాం
- : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు





**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 21 :** శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు అడ్డంకులు లేకుండా చూడాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు సంబంధించి సంబంధిత కార్మికుల యూనియన్ నాయకులు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

–ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది రోజుల కిందట శ్రీరామరెడ్డి తాగునీటి పథకం అమలుకు సంబంధించి సంబంధిత కార్మికుల యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు, ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశం నిర్వహించామన్నారు. ఇందులో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు, పిఎఫ్ కు సంబంధించి 5.2 కోట్ల రూపాయల బిల్లులను అప్లోడ్ చేశామని, ఆర్థిక శాఖకు పంపించామని, పేమెంట్ ఫండ్ క్లియరెన్స్ లో ఉందన్నారు. ఇది చాలా ముఖ్యమైన పథకమని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండాలని ప్రభుత్వ విప్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ పథకం కింద టైం టు టైం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పేమెంట్ చేస్తున్నామన్నారు. ఈ పథకంలో చట్ట ప్రకారం ఏఏ ఉల్లంఘనలు అయ్యాయో చూడాలని, దాని ప్రకారం సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇది అత్యవసర సేవ అని అన్నారు. గత ఏడాది కాలంగా 17.42 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, 5.2 కోట్ల రూపాయల బిల్లులు అప్లోడ్ చేశామన్నారు. సమస్యల పరిష్కారానికి తాము సదుద్దేశంతో ఉన్నామని, పథకం కింద అన్ని గ్రామాలకు నీరు వెళ్లాలని, ఇప్పుడైనా కార్మికుల విధులకు రావాలన్నారు

శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలి.. అందుకు అవసరమైన సహకారం అందిస్తాం : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

– ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీరామరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని, అందుకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిసి ఈ పథకం కింద అవసరమైన డబ్బులు తీసుకువస్తామన్నారు. అధికారులు కూడా డబ్బులు కట్టకపోతే సంబంధిత కాంట్రాక్టర్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పీఎఫ్ బకాయిలకు సంబంధించి 16 లక్షల రూపాయలు వచ్చే మంగళవారంలోపు కట్టించాలన్నారు

– ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, ఈఈ మురళీధర్ రావు, డిఈ శిరీష, ఏఈ శ్రీనివాసులు, సంబంధిత కార్మికులు పాల్గొన్నారు.

# యోగాని జీవన విధానంగా మార్చుకోవాలి









- : భారత సంస్కృతిని, పరంపరను తెలియజేసే యోగాసనాలను అందరూ ప్రతిరోజు అభ్యాసం చేయాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : అనంతపురం పిటిసి గ్రౌండ్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు..

**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 21 :** విశాఖపట్నం నుంచి శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

– అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. విశాఖపట్నం నుంచి లైవ్ ద్వారా కార్యక్రమం వీక్షిస్తూ.. యోగా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు యోగాసనాలు వేశారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిటిసి గ్రౌండ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో తనతోపాటు జిల్లా ఎస్పీ, జడ్పీ చైర్మన్, జాయింట్ కలెక్టర్, వివిధ ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, వివిధ రంగాల నుంచి 5,037 మంది పాల్గొనడం జరిగిందన్నారు. చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరూ పాల్గొని యోగాసనాలు చేశామన్నారు. అంతేకాకుండా 6,040 వెన్యూలలో జిల్లాలో మొత్తం దాదాపు 10 లక్షల 87 వేల మందిని కూడా ట్రైనర్లు ట్రైనింగ్ చేయడం జరిగిందని, నెల రోజులపాటు నిర్వహించిన యోగా మాసంలో పాల్గొని సహకారం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ యంత్రాంగం, పాత్రికేయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చాలా చక్కగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. యోగాంధ్ర కార్యక్రమం అనంతపురం జిల్లాలో విజయవంతంగా సంపూర్ణమైందన్నారు. ఈరోజు ఒక్కరోజే కాకుండా యోగాను ప్రతి రోజు అభ్యాసం చేసుకోవాలని అందరినీ కోరారు. ప్రతి ఒక్కరూ వారి ఆరోగ్యాన్ని బాగా పెట్టుకోవాలని, పిల్లలు, పెద్దవయస్కులు అందరూ చేయగలిగే, భారత సంస్కృతిని తెలియజేసే యోగా ఆసనాలను అందరూ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అందరూ వచ్చి విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. యోగా రిజిస్ట్రేషన్ నమోదులో అనంతపురం జిల్లా రాష్ట్రంలో టాప్ 6 లో ఉందని, జిల్లాలు దాదాపు 10 లక్షల 87 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం బాగా పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

– ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈరోజు ఒక్క రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజు ఆరోగ్యంపై దృష్టి పెట్టి యోగా చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ఆరోగ్యకరమైన అనంతకు కృషి చేయాలని పేర్కొన్నారు.

– అనంతరం యోగాంధ్ర కాంపిటీషన్స్ 2025లో అనంతపురం జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు గెల్చుకున్న వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జడ్పీ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ దివాకర్, వివేకానంద యోగా కేంద్ర రాజశేఖర్ రెడ్డి, పతంజలి స్వాభిమాన్ ట్రస్ట్ రవిప్రసాద్, బ్రహ్మకుమారిస్ శారదా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ మమత, సద్గురు ఈష ఫౌండేషన్ ఆదిత్య, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. తదనంతరం డిఎంహెచ్ఓ, ఆయుష్ అధికారులను, యోగా గురువులను, సన్మానించడం జరిగింది. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి మొక్కను అందజేసి నగరపాలక సంస్థ కమిషనర్ సన్మానించడం జరగగా, జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, తదితరులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అంటూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగ్స్ ని అందజేశారు. అనంతరం యోగా ప్రతిజ్ఞ చేసి, జాతీయగీతం ఆలపించి కార్యక్రమాన్ని ముగించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ దిగేందుకు ప్రజలు పోటీపడ్డారు.

– ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మాజీ మేయర్ ఎం.స్వరూప, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవో కేశవ నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఆర్డీఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, లాల్యానాయక్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, డీపీఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, డ్వామా పిడి సలిం భాష, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసిల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా గురువులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు, పెద్ద ఎత్తున ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి కళా శిల్పాలు

# ఎంతో అద్భుతం... అపురూపం

లేపాక్షి లో వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి






**అంకుశం న్యూస్ పుట్టపర్తి : జూన్21 :**ఎంతో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయ కళా శిల్పాలు చాల అద్భుతంగా ఉన్నాయని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హిందూపురంలోని ఏం జీ ఏం మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవ కార్యక్రమాన్ని హాజరై వాటిని ముగించుకొన్న తర్వాత మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేరుగా లేపాక్షి కి వీరభద్ర స్వామి దేవాలయానికి విచ్చేశారు. అక్కడికి విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ఆలయ పూజారులు పూర్ణకుంభాలతో స్వాగతం పలికారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాజీ మంత్రికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ దేవాలయంలో నిర్మించిన లేపాక్షి వీరభద్ర ఆలయ అద్భుత కట్టడాలు శిల్పాలు వాటి యొక్క వివరాలు అరియు మరియు ఆలయ ప్రతిష్ట విశేషాలను చరిత్రకారుడు రఘురామ ద్వారా ఎమ్మెల్యే ,మాజీ మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,మన రాష్ట్రంలో లేపాక్షి కి ఎంతో ప్రసిద్ధి ఉందనీ భవిష్యత్తులో మంచి పర్యాటక రంగంగా ఈ ప్రాంతం నిలిచిపోతుందని%ఝ% అన్నారు. దేశ విదేశాల నుంచి పర్యాటకులు ఈ లేపాక్షి ఆలయానికి విచ్చేస్తుంటారని ప్రధానంగా పర్యాటకులకు ఎంతో చూడదగ్గ ప్రాంతమన్నారు. .ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రత్యేకంగా ఏడు పడగల నాగుపాము, సీతాదేవి అడుగు ,రావణాసురుడు, ఆంజనేయులు, ఈశ్వరుడు పార్వతి దేవి, శ్రీకాళహస్తి చరిత్ర, విరూపాన్న, దుర్గాదేవి , రఘురామ స్వామి ,ఏనుగు , అర్ధాంతరంగా నిలిచి పోయిన మండపం , జటాయువు ,అతి పెద్ద నంది విగ్రహాలు పర్యాటకులకు ఇవి ప్రత్యేక 8ఆకర్షణగా నిలుస్తాయన్నారు. ఈ దేవాలయంలో భూమిని తాకకుండా ఏర్పడిన స్థంభం ప్రతి ఒక్కరిని అబ్బురుపరిచేలా ఆనాటి నిర్మాణ కారులు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇంకా ఎన్నో అద్భుతమైన శిల్పాలు ఎంతో అందంగా ఆనాటి చిత్రకారులు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించారని కొనియాడారు. దేశంలోని లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని అందుకే ఇక్కడికి మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు తో పాటు దేశ విదేశాల నుంచి ఎంతోమంది గొప్ప ప్రముఖ వ్యక్తులు ఇక్కడికి విచ్చేసి ఆలయ ప్రతిష్టను వాటి విశేషాలను క్షుణ్ణంగా తెలుసుకొని ఆచరిస్తుంటారని పేర్కొన్నారు. అనంతరం అతి పెద్ద నంది విగ్రహాన్ని సందర్శించారు. దేవాలయం వద్ద వీరభద్ర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహకులు రాంప్రసాద్ ట్రస్ట్ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సందర్శించి అక్కడే అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి పార్టీల నాయకులు ,ఆలయ ట్రస్టు సభ్యులు రాంప్రసాద్ ఆనంద్, సప్తగిరి కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లివిశాఖపట్నం లో ప్రధాని నరేంద్ర మోడీ జీ కి స్వాగతం పలికిన మంత్రి సత్య కుమార్



**అంకుశం న్యూస్, ధర్మవరం జూన్ 21:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం విచ్చేసిన సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి ధర్మవరం నియోజకవర్గం శాసన సభ్యులు, మరియూ రాష్ట్ర, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు.

## ఆదివారం నాడు మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



**అంకుశం న్యూస్ ధర్మవరం, జూన్ 21:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారిని స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు నేరుగా కలుసుకొని తమ సమస్యలు, అభిప్రాయాలు, వినతులు మరియు అభ్యర్థనలు వెల్లడించవచ్చునని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్న మంత్రి, ప్రజల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకోవడానికి ఈ తరహా సమావేశాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.

# ఆరోగ్యం కోసం ప్రతి రోజు యోగా చేయాలి





**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**నసనకోట ఎంజేపీ పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమం**

**పిల్లలతో కలిసి యోగా, అల్పాహారం చేసిన ఎమ్మెల్యే సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మాత్రమే యోగా చేస్తే సరిపోదని.. ప్రతి రోజు ఇది మన దైనందిన కార్యక్రమంగా మారాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట సమీపంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. విశాఖలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులు పాల్గొన్న యోగాంధ్ర కార్యక్రమం స్ఫూర్తితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6.30గంటల నుంచి 8గంటల వరకు యోగా చేశారు. చిన్నారులు, ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా కార్యక్రమం అనంతరం ఎంజేపీ పాఠశాలలో చిన్నారులకు అల్పాహారం వడ్డించి వారితో కలసి తిన్నారు. ముందుగా పాఠశాల పరిసరాలు, వంటశాలను పరిశీలించారు. అనంతరం చిన్నారులతో పలు అంశాల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ యోగా అన్నది ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మనకున్న వరం అన్నారు. యోగా అనే దివ్యమైన శక్తిని మనం ప్రపంచానికి అందించామన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి ఇది చక్కటి మార్గమన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల రోజుల పాటు యోగాంధ్రలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం అయ్యేలా చూశారన్నారు. అయితే అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజునో లేక ఆ నెల రోజుల పాటు యోగా చేయడం కాదని.. ప్రతి రోజు దీనిని సాధన చేస్తేనే మంచి ఫలితం ఉంటుందన్నారు. ఇక నుంచి యోగా మన రోజువారి కార్యక్రమాలలో భాగం కావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. అనంతరం విద్యార్థినులకు పాఠ్య పుస్తకాలు, సామాగ్రి పంపిణీ చేశారు...

# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సాధ్యం-మంత్రి తండ్రి సత్యం

## రామచంద్రపురంలో విజయవంతంగా యోగాంధ్రా-2025





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 21:** యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. శనివారం రామచంద్రపురంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా స్థానిక కృత్తివేంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఇతర అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది అన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ తమ ఆరోగ్యం కోసం యోగా దినచర్యలో భాగం చేసుకొని శారీరక, మానసిక ఒత్తిడిని జయించేందుకు చేయించేందుకు కృషి చేయాలని కోరారు. గిన్నిస్ బుక్ రికార్డులు లక్ష్యంగా, యోగాంధ్రలో 22 వరల్డ్ బుక్ ల రికార్డు కోసం కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ రాజు, చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు.

జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ%శీ% అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర -2025 కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించిందన్నారు. ఈ యోగ విజయవంతంగా జరగడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా గురువులకను సత్కరించిన చైర్ పర్సన్ పతివాడ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 21:** యోగ తో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట మునిసిపాలిటీ అధ్వర్యంలో శనివారం స్థానిక సూర్య కన్వర్షన్ హాల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి మాట్లాడుతూ ఆధునిక యాంత్రిక జీవన శైలి వలన వయసు తో సంబంధం లేకుండా అందరూ అనారోగ్యం బారిన పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. దిన్ని అధిగమించే దివ్య ఔషధం యోగ మాత్రమే అని వివరించారు. యోగాసనాల ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. యోగ గురువులు కురసా సత్యనారాయణ, అంకం భాస్కరరావు మణి కుమార్ లు యోగాభ్యాసం చేయించారు. గురువులను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుంద్రు శ్రీ వరప్రకాష్ లు సత్కరించారు. రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, కౌన్సిలర్ లు కాశీన కాశీ విశ్వనాధం, గ్రంధి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది వార్డు సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## అనపర్తి లో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూన్ 21:** యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో ఓ భాగం చేసుకోవాలని అనపర్తి ఎంపీడీవో రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ప్రజలు సుమారు 2000 మంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఏ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ .. యోగ మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగ సాధన అలవర్చుకోవాలన్నారు.

అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ సచివాలయాల పరిధిలో ఘనంగా యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అన్ని ప్రభుత్వశాఖల అధికారులు, పోలీసు శాఖ తరపున ఎస్సై శ్రీను నాయక్, పోలీసుసిబ్బంది, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, యోగా గురువులు అన్ని రాజకీయ పార్టీనాయకులు యోగాసనాలలోపాల్గొన్నారు.

## ధర్మవరంలో యోగా నిర్వహించిన 77 ఏళ్ల వృద్ధుడు లక్ష్మయ్య



**అంకుశం న్యూస్ ధర్మవరం జూన్ 21:** ధర్మవరం పట్టణంలోని గాంధీ నగర్ వద్ద గల పార్కులో శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగా దినోత్సవ సందర్భంగా పామిశెట్టి వెంకట లక్ష్మయ్య 77 ఏళ్ల వయసులో కూడా యోగా ఆచరిస్తూ, 40 ఏళ్ళుగా పలువురికి బోధిస్తున్నారు. తాను నేర్చుకున్నది ఇతరులకు నేర్పించి ఆరోగ్యవంతులను చేయాలన్న తపన ఆయన్ని ఉన్నత స్థాయికి చేర్చింది. పార్నపల్లి సమీపంలోని లక్ష్మంపల్లి వాసి పామిశెట్టి లక్ష్మయ్య 30ఏళ్ల వయసులో బతుకుదెరువుకోసం ధర్మవరానికి వచ్చి గాంధీనగర్ వీధిలో స్థిరపడ్డారు. స్నేహితుల సూచనల మేరకు యోగాభ్యాసం ప్రారంబించారు. హరిద్వారాలో రాందేవ్ బాబా, వైజాగ్లోని వైఎన్ఎగ్రోటలో క్రియ గురూజీ, విజయవాడ తంగలేదులో భిక్షమయ్యలాంటి వారి దగ్గర యోగాలో శిక్షణ పొంది సంపూర్ణ ఆరోగ్యవంతుడయ్యారు. అదే ఆరోగ్య సూత్రాన్ని ఇతరులకి అందించాలని 22 ఏళ్ల క్రితం గాంధీనగర్లోని సత్యసాయి భజన మందిరంలో యోగా శిక్షణా తరగతులు ప్రారంబించారు. ఇందుకు ప్రతిఫలంగా ఏమీ ఆశించక పోయినా శిక్షణ పొందినవారు గురుదక్షిణగా ఏమీ ఇచ్చిన తోచింది ఇచ్చేవారు మరి కుటుంబపోషణ ఎలా అని ' ప్రశ్నిస్తే ? చేనేత కార్మికుడిగా, వైడింగ్ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. పలువురికి సాయం చేస్తేనే జీవితానికి పరమార్ధం ఉందని తెలుసుకున్నాను. అయితే ఆర్ధిక పరంగా సాయం చేసే స్థితి తనకు లేనందున వచ్చిన విద్యను నేర్పిస్తూ మానవ సేవ చేసుకుంటున్నానని లక్ష్మయ్య తెలిపారు. యోగా ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని వక్తలు పేర్కొ న్నారు. యోగా సాధనతో శరీరం చురుగ్గా ఉండడమే కాకుండా మనసు అదుపులో ఉంటుందన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా సాధకులు యోగా సనాలు వేశారు. యోగా గురూజీలు మాట్లాడుతూ.. యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉండగలమని పేర్కొన్నారు. యువత ఆసనాలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో, స్వచ్ఛంద సంస్థలు, యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆసనాలు వేశారు. యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా ఉండగలమని పేర్కొన్నారు. యువత ఆసనాలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు.

**యోగా చేయడం వలన ఏఏ సమస్యలకు ఏఏ ఆసనాలు..**

యోగా తరగతుల విషయానికి వస్తే మధుమేహానికి పవన ముక్తాసనం, రక్తపోటుకు కపాలబాతి, మలబద్ధకానికి మండూ కాసనం, నడుంనొప్పికి చక్రాసనం, కండరాల బలానికి అర్ధ కటి చక్రాసనం లాంటి పలు ఆసనాలను నిత్యం నేర్పిస్తు న్నారు. మోకాళ్లనొప్పులు, అలర్జీ, ఊబకాయం, పక్ష వాత నివారణ, కండరాల వ్యవస్థ దెబ్బతినడం లాంటి జబ్బుల నివారణకు కూడా ఉపయోగపడే ఆసనాలను నేర్పిస్తున్నారు.

- ఇక్కడి ప్రజలు తోకకట్ చేసి సున్నం పెట్టే రోజొస్తుంది
- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు అనంత వార్నింగ్
- కూటమి నేతలకు జగన్ ఫోబియా..
- స్థానిక ఎన్నికలకు వైసీపీ సిద్ధంగా ఉంటుందని స్పష్టీకరణ



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 21 :** వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరిస్తూ గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలకు అనంత వెంకటరామిరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రెడ్ బుక్ ద్వారా హింసా రాజకీయాలు చేస్తానంటున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "అనంతపురం జిల్లాలో మేం చాలా మందిని చూశాం. పరిటాల వంటి వాళ్ల దౌర్జన్యాలను చూశాం. అన్నీ తట్టుకున్నాం. ప్రజాస్వామ్య పద్ధతిలో వెళితే ప్రజలు తీర్పులు కూడా ఇచ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం మాట్లాడిన మాటలేంటి? స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎవరూ పోటీ చేయకూడదు.. ఎన్నికలకు ముందే సరెండర్ కావాలి.. లేకపోతే తోలుతీస్తాం.. తాటతీస్తాం అంటారా? కర్నూలు జిల్లాలో నిన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా చేశారు. చివరకు అక్కడ తోక కట్ చేశారు. చంద్రబాబు దయాదాక్షిణ్యాలతో ఈ జిల్లాకు వచ్చావ్. అనంతపురం జిల్లా వాళ్లను తక్కువ అంచనా వేయద్దు. ఈ జిల్లాలో కూడా ప్రజలు నీ తోకకట్ చేసి సున్నం పెడతారు. చివరకు ఎక్కడా కాకుండాపోతావ్..!" అని అనంత హెచ్చరించారు. "ఇటీవల ఈ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే ఓ సంస్థ సర్వే చేస్తే 53 మంది ఎమ్మెల్యేలు రెడ్జోన్లో ఉన్నట్లు వచ్చింది. అందులో నువ్వూ (గుమ్మనూరు జయరాం) ఉన్నావ్..! నీ పరిస్థితి అది. గుంతకల్లు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేది. అనంతపురం జిల్లాకు ఇతర ప్రాంతాల నుంచి ఎంతో మంది వచ్చి స్థిరపడ్డారు. అలాంటి చోటికి అరాచక శక్తులు వచ్చారు. ఇటీవల జర్నలిస్టులను కూడా జయరాం బెదిరించారు. రైలు పట్టాలపై పడుకోబెడతారన్నావు.. నీ నోటికి అదుపు లేదా? గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లో కుటుంబ సభ్యులను షాడో ఎమ్మెల్యేలుగా పెట్టావ్.. ఇసుక నుంచి అన్నింట్లో దోపిడీ చేస్తున్నావు. గుంతకల్లులో పేకాట, మట్కా విచ్చలవిడిగా సాగుతోంది" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

**కూటమి ఎమ్మెల్యేలకు జగన్ ఫోబియా**

రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేలకు జగన్ ఫోబియా పట్టుకుందని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ సహా అందరూ తమకు ఇవే చివరి ఎన్నికలని భావిస్తున్నారన్నారు. ఏడాదిలోనే ప్రజల నాడి తెలిసిపోవడంతో అందరూ ఫ్రస్టేషన్లోకి వెళ్తున్నారన్నారు. ఇచ్చిన హామీలను ఎలా అమలు చేయాలన్న ఆలోచన చేయకుండా ఏడాదిగా అక్రమ కేసులు, కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక దుష్ట సాంప్రదాయానికి తెరలేపుతున్నారన్నారు. కక్షసాధింపు చర్యలు, రాజకీయంగా అణచివేయాలన్న ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు. రాజ్యాంగపరంగా ఏర్పడిన వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజల్లోకి వెళ్తే అనేక ఆంక్షలు పెడుతున్నారని, ప్రభుత్వ అనుకూల పత్రికల్లో వక్రీకరణలు చేస్తున్నారన్నారు. "నాకు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. నాలుగు సార్లు సీఎం అయ్యాను. నేను అందరికీ ఆదర్శం అని చెప్పుకునే చంద్రబాబు కూడా దిగజారి మాట్లాడుతున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, వైఎస్ జగన్ను భూస్థాపితం చేస్తాం అంటున్నారు. సీనియర్ నాయకుడు బుచ్చయ్య చౌదరి అంటే మాకు గౌరవం ఉండేది. చివరకు అలాంటి వ్యక్తి కూడా జగన్ తల నరకాలి అంటున్నారు. ఓ సినిమా డైలాగ్ను ఎవరో ప్లకార్డు ప్రదర్శిస్తే విపరీత అర్థాలు తీస్తున్నారు" అని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వైసీపీ నాయకులను జైళ్లలో పెట్టారని, ఆరోగ్యం క్షీణిస్తున్నా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టులు అక్షింతలు వేసినా మారడం లేదన్నారు.

. సమావేశంలో యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్మోహన్రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, ఉపాధ్యక్షుడు ఉదయ్, ప్రధాన కార్యదర్శి హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూసేలా చేశారు

**యోగాతో గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించడం ఆనందంగా ఉంది**

**విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 21:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచం మొత్తం విశాఖపట్నం వైపు చూసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం విశాఖలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తోటి ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి యోగా చేశారు. ట్రైనర్స్ చెప్పినట్టుగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాకున్న ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచానికి తెలియజెప్పారన్నారు. యోగా డేను 130 దేశాల్లో జరుపుకోవడం మామూలు విషయం కాదన్నారు. యోగాతో గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రసంగాలు అందరిలో స్ఫూర్తి నింపాయన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రధాని మోదీ ఆయన్ని ప్రసంశించడం మంత్రి లోకేష్ పనితీరుకు నిదర్శనమన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చని అందుకే ప్రధాని మోదీ గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహిస్తున్నారన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు ప్రతి రోజు యోగా చేసే విధంగా అవగాహన కల్పించడంతో పాటు.. ఇందుకోసం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.